వయనాడు వరద బాధితులకు 3లో వివిధ పరిశ్రమలలో విరాళాలు సేకరణ...

తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

ఎడిటర్: బక్క రవీందర్

ఆదివారం 11, ఆగస్టు 2024


## సమస్య ఏదైనా

దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిభయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707




## హైదరాబాద్‌లో జొయిటిస్ విస్తరణ కేంద్రం..

# ఆరమ్ భారీగా పెట్టుబడి

- అమెరికా రేవంత్ పర్యటనలో మరో కంపెనీ ఒప్పందం
- లైఫ్ సైన్సెస్ హబ్‌గా ఇక తెలంగాణ
- కొత్త సెంటర్ ఏర్పాటుతో వందలాది మందికి ఉద్యోగాలు
- విస్తరణకు హైదరాబాద్ బెస్ట్ ఛాయిస్..
- ₹3350 కోట్ల పెట్టుబడులతో ఆరమ్ ఈక్విటీ
- హైదరాబాద్‌లో ఏఐ ఆధారిత గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు
- తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం
- బయోడిజైన్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యం
- ప్రభుత్వంతో భాగస్వామ్యం.. శాటిలైట్ సెంటర్ పై ఆసక్తి
- ముఖ్యమంత్రి లేఖను అందించిన యూనివర్సిటీ బృందం





**అమెరికా :** ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కెపాబులిటీ సెంటర్ ను విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. హైదరాబాద్‌లోని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందంతో గత రాత్రి ఆ కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు.

హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్ కు మరింత గుర్తింపు తెస్తుందన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరి కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో

మిగతా 2లో

# కేరళకు అండగా ఉంటాం

## - ప్రధాని మోడీ

- వయనాడ్ ప్రజల కలలన్నీ కల్లలైపోయాయి: ప్రధాని మోదీ
- వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి అండగా నిలవాలని పిలుపు
- ఈ విపత్తుతో వందలాది కుటుంబాలు సర్వస్వాన్ని కోల్పోయాయని ఆవేదన
- రిలీఫ్ క్యాంపులో బాధితులను కలిసి అండగా ఉంటానని హామీ ఇచ్చానన్న ప్రధాని
- ప్రకృతి విలయంతో తల్లడిల్లిన వయనాడును చూసి చలించిపోయిన ప్రధాని మోదీ





**వయనాడ్:** ప్రకృతి విపత్తు కారణంగా వయనాడ్ ప్రజల కలలన్నీకల్లలైపోయాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వయనాడ్‌లో ఏరియల్ సర్వే నిర్వహించిన అనంతరం కొండచరియలు విరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ తర్వాత బాధితులను కలిసి మాట్లాడారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ... వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి మనమంతా అండగా నిలవాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ విపత్తుతో వందలాది కుటుంబాలు సర్వస్వాన్ని కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిలీఫ్ క్యాంపులో బాధితులను కలిసినట్లు చెప్పారు.అందరం కలిసి పని చేసి బాధితులకు అండగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పని చేయాలని సూచించారు. ఆప్తులను కోల్పోయిన వారికి ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలన్నారు. ఈ దుఃఖ సమయంలో అండగా ఉంటానని బాధితులకు చెప్పానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి విపత్తు నష్టపరిహారంపై అంచనాలు పంపిన వెంటనే సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇది సాధారణ విపత్తు కాదన్నారు.ప్రకృతి బీభత్సంతో అతలాకుతలమైన వయనాడ్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించారు. చూరల్‌మల, ముండక్కై గ్రామాల్లో ఏరియల్ సర్వే చేశారు. అనంతరం పునరావాస కేంద్రాలను సందర్శించి, ఉన్నతాధికారులుతో ప్రధాని మోదీ సమీక్ష నిర్వహించారు.ప్రకృతి విలయంతో తల్లడిల్లిన కేరళ లోని వయనాడులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుడిగాలి పర్యటన చేశారు. చూరల్‌మల, ముండక్కై గ్రామాల్లో ఏరియల్ సర్వే చేశారు. ప్రకృతి విలయంతో తల్లడిల్లిన కేరళ లోని వయనాడులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుడిగాలి పర్యటన చేశారు. చూరల్‌మల, ముండక్కై గ్రామాల్లో ఏరియల్ సర్వే చేశారు.అంతుచిక్కని కేరళ వరద నష్టాన్ని ప్రధాని మోదీ అంచనా వేశారు. పునరావాస కేంద్రాలను సందర్శించారు. బాధితులకు అందుతున్న సాయంపై ఆరా తీశారు. అంతుచిక్కని కేరళ వరద నష్టాన్ని ప్రధాని మోదీ అంచనా వేశారు. పునరావాస కేంద్రాలను సందర్శించారు. బాధితులకు అందుతున్న సాయంపై ఆరా తీశారు. వరదబాధితులను పరామర్శించారు ప్రధాని మోదీ. వాళ్ల కష్టాలను అడిగితెలుసుకున్నారు. మోదీతో పాటు కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, సీఎం విజయన్, కేంద్రమంత్రి సురేశ్ గోపి వరదబాధితులను పరామర్శించారు.

వరదబాధితులను పరామర్శించారు ప్రధాని మోదీ. వాళ్ల కష్టాలను అడిగితెలుసుకున్నారు. మోదీతో పాటు కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్

మిగతా 2లో

## థర్మల్ కేంద్రాలలో బొగ్గు నిల్వలపై దృష్టి పెట్టండి

- విద్యుత్ ఉత్పత్తిపై ప్రతివారం నివేదిక ఇవ్వండి..
- విద్యుత్ సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం



**హైదరాబాద్ :** కృష్ణ, గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో నమోదవుతున్న వర్షపాతాలను దృష్టిలో పెట్టుకొని జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట ఉత్పత్తిని సాధించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని హైడల్ ప్రాజెక్టుల సీఈలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో థర్మల్, హైడల్ విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించిన ఆ శాఖల సీఈలతో ఇవాళ భట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి ప్లాంట్ లో కనీసం 17రోజుల విద్యుత్ ఉత్పాదనకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మనమంతా నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలని, నిర్లక్ష్యానికి, అలసత్వానికి, ఆలస్యానికి తావు లేదని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేయడం అంటే ప్రజల కోసం నిరంతరం పనిచేయడం. విద్యుత్ శాఖ అంటేనే 24/7 పనిచేసే అత్యవసర శాఖ అని, అన్ని స్థాయిల్లోని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలన్నారు. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పనిచేస్తున్నామని, పూర్తిగా సేవా దృక్పథంతో కూడిన బాధ్యతల్లో ఉన్నామని సిబ్బంది గుర్తించాలని తెలిపారు.ఎవరికైనా సమస్యలు ఉంటే వినేందుకు, వాటిని పరిష్కరించేందుకు 24గంటల పాటు తాను అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి, అధికారులు, సిబ్బందికి భరోసా ఇచ్చారు. విద్యుత్ ఉత్పాదనలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.సకాలంలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల

మిగతా 2లో

# తెలంగాణకు కొత్త రైల్వే లైన్..

- మోదీకి ధన్యవాదాలు తెలిపిన కిషన్ రెడ్డి



**ఢిల్లీ:** ఇక దేశవ్యాప్తంగా రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతో 7 రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చేలా రూ. 24,657 కోట్ల అంచనా వ్యయంతో 800 కి. మీ. ల పొడవున నిర్మించనున్న 8 నూతన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతూ ఈ నెల 9 వ తేదీన జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. కేద్ర మంత్రి మండలి ఆమోదించిన 8 నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులలో...

మిగతా 2లో

## జూనియర్ డాక్టర్ హంతకుడికి ఉరిశిక్ష తప్పనిసరి : మమతాబెనర్జీ



**కోల్‌కతా:** ఉత్తర కోల్‌కతాలోని ఆర్‌జీ కాల్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో పీజీ డాక్టర్ పై అత్యాచారం, ఆపై హత్య జరగడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ప్రభుత్వ నిర్వహణ లోని హాస్పిటల్ సెమినార్‌హాల్‌లో మృతదేహం శుక్రవారం కనిపించింది. హత్యకు ముందు ఆమెపై అత్యాచారం జరిగినట్టు పోస్ట్‌మార్టమ్ రిపోర్టులో వెల్లడైంది. దీనిపై రాష్ట్రముఖ్యమంత్రి మమతాబెనర్జీ శనివారం తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితునికి తప్పనిసరిగా ఉరిశిక్షపడాలని ప్రభుత్వం కోరుకుంటోందని, కేసు విచారణను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిర్వహించాలని అధికారులకు సూచిస్తున్నట్టు చెప్పారు. ఈ సంఘటనపై ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు నిందితునికి కఠినాతికఠినమైన శిక్ష పడాలని, ఆస్పత్రుల్లో భద్రత పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మద్దతు పలుకుతూ బెంగాల్ ఛానెల్‌లో మాట్లాడారు. ఈ కేసుపై సిబిఐ, లేదా మరేదైనా

మిగతా 2లో

## త్వరలోనే తెలంగాణ టీడీపీ అధ్యక్షుడ్ని నియమిస్తా: చంద్రబాబు

- హైదరాబాదులో తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం
- తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారన్న చంద్రబాబు
- మరో మూడు వారాల్లో సభ్యత్వ నమోదు ఉంటుందని వెల్లడి
- కొన్ని ప్రత్యేక కారణాల వల్ల తెలంగాణలో పోటీ చేయలేకపోయామని వివరణ



**హైదరాబాద్ :** హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణ టీడీపీ ముఖ్య నేతలతో నేడు సమావేశం అయ్యారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, సభ్యత్వాల పెంపుపై చంద్రబాబు ఈ సమావేశంలో చర్చించారు. గడచిన నాలుగు దశాబ్దాల్లో పార్టీ ఎత్తుపల్లాలు, విజయాలను ప్రస్తావించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ బలోపేతం అంశంపైనా ఈ సమావేశంలో చర్చించారు. తెలంగాణ టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి చంద్రబాబు వినతులు స్వీకరించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంపై దిశానిర్దేశం

మిగతా 2లో

## ప్రతిపక్షం ఐక్యమైతే 24 గంటల్లో కేజ్రీవాల్ బయటకు: మనీష్ సిసోడియా

2లో

## నా ప్రతిష్టను దెబ్బతీసేందుకు బిజెపి, జెడిఎస్ కుట్ర: సిద్దరామయ్య

2లో

## కేటీఆర్ జైలుకు పోవడం పక్కా- బండి సంజయ్

## బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం..

- 62 మంది దుర్మరణం
- విన్హెడో టౌన్ సమీపంలోని అటవీ ప్రాంతంలో కుప్పకూలిన విమానం
- విమానంలోని వారందరూ మరణించినట్టు అధికారుల ప్రకటన
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన దేశాధ్యక్షుడు లూలా డ సిల్వా





**బ్రెజిల్ :** బ్రెజిల్‌లో శుక్రవారం ఘోర విమాన ప్రమాదం సంభవించింది. 62 మంది ప్రయాణికులతో వెళుతున్న ఓ విమానం సావో పువాలోలోని విన్హెడో టౌన్ సమీపంలో కూలిపోవడంతో విమానంలోని వారందరూ దుర్మరణం చెందారు. కాస్కావెల్ నుంచి గ్వారుల్హోస్‌కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానం దట్టమైన అడవిలో అకస్మాత్తుగా

మిగతా 2లో

## హైదరాబాద్‌లో జొయిటిస్ విస్తరణ కేంద్రం..

# ఆరమ్ భారీగా పెట్టుబడి

పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.ఎప్రఖ్యాత ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ తెలంగాణలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చి ంది. హైదరాబాద్ లో 400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.3350 కోట్లు) పెట్టుబడులకు సిద్ధపడింది. హైదరాబాద్‌లో నెక్స్ట్-జనరేషన్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్ నిర్మించనున్నట్లు ప్రకటించింది. దశలవారీగా ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు ఈ సంస్థ తెలిపింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో ఆరమ్ ఈక్విటీ సీఈవో, ఛైర్మన్ వెంకట్ బుస్సా సమావేశమయ్యారు. అనంతరం తెలంగాణలో తమ విస్తరణ ప్రణాళికలతో పాటు భారీ పెట్టుబడులను కంపెనీ ప్రకటించింది. గత ఏడాది ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ దాదాపు రూ.400 కోట్ల పెట్టుబడులకు తమ వార్షిక ప్రణాళికను ప్రకటించింది. ఇప్పుడు తమ ప్రణాళికలను భారీగా విస్తరించింది. 100 మెగావాట్ల అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. దీనికి దాదాపు రూ.3350 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. కాలిఫోర్నియాలోని మౌంటేన్ వ్యూలోని గూగుల్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని నేడు రేవంత్ సందర్శించారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తెలంగాణలో టెక్ సేవల విస్తృతి, ఏఐ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు తదితర ప్రాజెక్టుల్లో భాగం పంచుకునే విషయమై గూగుల్ సంస్థ ఉన్నతాధికారులతో తెలంగాణ బృందం చర్చలు జరిపింది. చర్చలు సానుకూలంగా జరిగినట్లు రేవంత్ వెల్లడించారు.. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చలు జరిగాయి.తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి. తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ అధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు. ఈ సమావేశం అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీలోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ రేవంత్ కి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో స్పష్టం చేశారు.%ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ స్టాన్ ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు వేస్తుందన్నారు. హెల్త్ కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు.

ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవెలప్మెంట్ లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా.. యావత్ ప్రపంచానికి హెల్త్ కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందన్నారు.స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, లైఫ్ సైన్సెస్ యూనివర్శిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందన్నారు.

# కేరళకు అండగా ఉంటాం



సీఎం విజయన్, కేంద్రమంత్రి సురేశ్ గోపి వరదబాధితులను పరామర్శించారు. వయనాడు లోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌ను సహాయక శిబిరంగా మార్చారు. ఈ రిలీఫ్ సెంటర్‌లో వందలాదిమంది వరదబాధితులకు ఆశ్రయం కల్పించారు. సెయింట్ జోసెఫ్ రిలీఫ్ సెంటర్‌లో ఉన్న బాధితులను ప్రధాని మోదీ ఓదార్చారు. వయనాడు లోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌ను సహాయక శిబిరంగా మార్చారు. ఈ రిలీఫ్ సెంటర్‌లో వందలాదిమంది వరదబాధితులకు ఆశ్రయం కల్పించారు. సెయింట్ జోసెఫ్ రిలీఫ్ సెంటర్‌లో ఉన్న బాధితులను ప్రధాని మోదీ ఓదార్చారు.ప్రకృతి మిగిల్చిన నష్టాన్ని ప్రతి ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకున్నారు ప్రధాని మోదీ. విలయం నుంచి తృటిలో ప్రాణాపాయం నుంచి కొంతమంది తప్పించుకున్నారు. వాళ్లతో మాట్లాడారు మోదీ. ప్రకృతి మిగిల్చిన నష్టాన్ని ప్రతి ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకున్నారు ప్రధాని మోదీ. విలయం నుంచి తృటిలో ప్రాణాపాయం నుంచి కొంతమంది తప్పించుకున్నారు. వాళ్లతో మాట్లాడారు మోదీ.వయనాడు ఆస్పత్రులను కూడా ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకున్న వాళ్లను పరామర్శించారు. విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు , చిన్నారులను పరామర్శించారు మోదీ. వయనాడు ఆస్పత్రులను కూడా ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకున్న వాళ్లను పరామర్శించారు. విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు, చిన్నారులను పరామర్శించారు. మోదీవిలయానికి చురల్‌మల, ముండక్కై గ్రామాలు శిథిలమైయ్యాయి. నాలుగు గ్రామాలైతే రూపురేఖలే కనిపించని దుస్థితి ఏర్పడింది. - విపత్తు జరిగిన రోజు నుంచి దాదాపు 10 రోజుల పాటు ఆర్మీ సహాయక చర్యల్లో పాల్గొంది. విలయానికి చురల్‌మల, ముండక్కై గ్రామాలు శిథిలమైయ్యాయి. నాలుగు గ్రామాలైతే రూపురేఖలే కనిపించని దుస్థితి ఏర్పడింది.

- విపత్తు జరిగిన రోజు నుంచి దాదాపు 10 రోజుల పాటు ఆర్మీ సహాయక చర్యల్లో పాల్గొంది.

జూలై 30వ తేదీన వయనాడ్‌లో ప్రకృతి విలయం తీవ్ర నష్టం కలిగించింది. కొండచరియలు విరిగిపడటంతో ముండక్కై, చూరల్‌మల గ్రామాలు ప్రభావితమయ్యాయి. ప్రజలు గాఢ నిద్రలో ఉండగా బురద, రాళ్లతో కూడిన నదీ ప్రవాహం ఊళ్లపై విరుచుకుపడింది. వయనాడ్ విపత్తులో 400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇంకా 200 మందికి పైగా ఆచూకీ లభ్యం కాలేదు. జూలై 30వ తేదీన వయనాడ్‌లో ప్రకృతి విలయం తీవ్ర నష్టం కలిగించింది. కొండచరియలు విరిగిపడటంతో ముండక్కై, చూరల్‌మల గ్రామాలు ప్రభావితమయ్యాయి. ప్రజలు గాఢ నిద్రలో ఉండగా బురద, రాళ్లతో కూడిన నదీ ప్రవాహం ఊళ్లపై విరుచుకుపడింది. వయనాడ్ విపత్తులో 400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇంకా 200 మందికి పైగా ఆచూకీ లభ్యం కాలేదు.వరద విలయంలో ఆర్మీ అసామాన్య కృషి ఎవ్వరూ మరిచిపోలేరు. ముండక్కైకి కృత్రిమ వంతెన నిర్మించింది ఆర్మీ. 150 మంది జవాన్లు 31 గంటల్లో 190 అడుగుల బ్రిడ్జిను నిర్మించారు. వరద విలయంలో ఆర్మీ అసామాన్య కృషి ఎవ్వరూ మరిచిపోలేరు. ముండక్కైకి కృత్రిమ వంతెన నిర్మించింది ఆర్మీ. 150 మంది జవాన్లు 31 గంటల్లో 190 అడుగుల బ్రిడ్జిను నిర్మించారు.వయనాడులో వరదల బీభత్సం కారణంగా 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వరదలతో జరిగిన డ్యామేజ్‌పై ఉన్నతాధికారులుతో ప్రధాని మోదీ సమీక్ష నిర్వహించారు. అటు రాష్ట్ర మంత్రులు మోదీని కలిసి వయనాడ్ విలయం జాతీయ విపత్తుగా పరిగణించాలని విజ్ఞప్తి చేయనున్నారు. వయనాడులో వరదల బీభత్సం కారణంగా 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వరదలతో జరిగిన డ్యామేజ్‌పై ఉన్నతాధికారులుతో ప్రధాని మోదీ సమీక్ష నిర్వహించారు. అటు రాష్ట్ర మంత్రులు మోదీని కలిసి వయనాడ్ విలయం జాతీయ విపత్తుగా పరిగణించాలని విజ్ఞప్తి చేయనున్నారు.

## ప్రతిపక్షం ఐక్యమైతే 24 గంటల్లో కేజ్రీవాల్ బయటకు : మనీష్ సిసోడియా



**ఢిల్లీ:** దేశంలో నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఆప్ నాయకుడు, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పిలుపునిచ్చారు. ఎక్సైజ్ కుంభకోణం కేసులో శుక్రవారం బెయిల్‌పై తీహార్ జైలు నుంచి విడుదలైన సిసోడియా శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ రాజ్యాంగాని కన్నా బిజెపి నాయకులు ఏమీ శక్తివంతులు కారని అన్నారు. ప్రతిపక్ష నాయకులను జైలుకు పంపడమే కాకుండా ప్రజలను వేధిస్తున్న నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తాను జైలులో ఉండగా తనకు బెయిల్ లభించడం గురించి తాను ఆందోళన చెందలేని, కాని బిజెపికి విరాళాలు ఇవ్వలేదన్న కారణంతో వ్యాపారులను తప్పుడు కేసులలో జైలు పాలు చేయడం తనను బాధించిందని ఆయన అన్నారు. ఇదే తనతోపాటే జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దేశంలో నిజాయితీకి చిహ్నామని ఆయన అన్నారు. కేజ్రీవాల్ చేసిన మంచి పనులను అప్రతిష్టపాల్జేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకులంతా ఐక్యమైతే కేజ్రీవాల్ 24 గంటల్లో జైలు నుంచి విడుదలవుతారని ఆయన ప్రకటించారు. మనమంతా కేవలం రథాన్ని లాగే అశ్వాలు లాంటి వారమని, నిజమైన సారథి త్వరలో జైలు నుంచి వస్తారని ఆయన పార్టీ కార్యకర్తలనుద్దేశించి అన్నారు. తన బెయిల్ తీర్పును ప్రస్తావిస్తూ నియంతృత్వాన్ని అణచివేయడానికి సుప్రీంకోర్టు నిన్న రాజ్యాంగానికి ఉన్న శక్తిని ఉపయోగించిందని సిసోడియా తెలిపారు.

దు లేక ఎనిమిది నెలల్లో తనకు న్యాయం లభిస్తుందని భావించానని, కాని అందుకు 17 నెలలు పట్టిందని ఆయన అన్నారు. అయితే చివరకు సత్యమే గెలిచిందని ఆయన తెలిపారు. రెజ్లర్ వినేష్ ఫోగట్ పేనును నేరుగా ప్రస్తావించకుండా బిజెపి నాయకుడికి వ్యతిరేకంగా నిరసన తెలిపినందుకు ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలు చూశారని సిసోడియా వ్యాఖ్యానించారు.

# బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం..

కూలిపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఈ ఘటనలో విమానంలోని వారందరూ మరణించారని, ఓ ఇల్లు కూడా ధ్వంసమైందని అధికారులు తెలిపారు. అయితే, స్థానికులు ఎవరికీ ప్రాణాపాయం జరగలేదని అన్నారు. ప్రమాదం విషయం తెలియగానే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక, అత్యవసర సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభించారు. విమాన ప్రమాదంపై దేశాధ్యక్షుడు లూలా డ సిల్వా విచారం వ్యక్తం చేశారు. విమానంలోని వారందరూ మృతి చెందారని తెలిపారు. ఈ ఘటనపై విమానయాన సంస్థ ఎటువంటి ప్రకటనా చేయలేదు.బ్రెజిల్ సావో పాలో రాష్ట్రంలో ఒకగేటెడ్ నివాస భవనాల సముదాయంలో శుక్రవారం ఒక ప్రయాణికుల విమానం కూలిపోగా విమానంలోని 61 మందీ మరణించారని, ఆ ప్రాంతంలో పొగల మధ్య శిథిలాలు కనిపించాయని అధికారులు, సంస్థ వోపాస్ అధికారులు వెల్లడించారు. సావో పాలోకు వాయువ్యంగా దాదాపు 80 కిలో మీటర్ల దూరంలోని విన్‌హెడో నగరంలో విమానం కూలిన ప్రదేశంలోని నివాసులలో ఎవరైనా మరణించారా అన్నది అధికారులు తెలియజేయలేదు. కానీ, దుర్ఘటన స్థలంలో ప్రత్యక్ష సాక్షులు స్థానిక నివాసుల్లో మృతులు ఎవరూ లేరని చెప్పారు.

తమ విమానం ఎటిఆర్ 72 రెండు ఇంజన్ల టర్బోప్రాప్ 57 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బందితో సావో పాలో అంతర్జాతీయ విమానాశ్రయం గ్వారుల్‌హోస్‌కు వెళుతుండగా విన్‌హెడోలో పతనమైందని వోపాస్ తెలియజేసింది. విమాన సంస్థ ప్రయాణికుల పేర్లతో జాబితా విడుదల చేసింది. అయితే, వారి జాతీయతను సంస్థ వెల్లడించలేదు. నిరుడు జనవరి తరువాత ఎక్కువ మంది మరణించిన విమాన ప్రమాదం ఇది. నిరుడు జనవరిలో నేపాల్‌లో యెతి ఎయిర్‌లైన్స్ విమానం ఎటిఆర్ 72 దిగే సమయంలో కూలిపోగా 72 మంది మృతి చెందారు. దక్షిణ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాషియో లులా డ సిల్వా ఒక కార్యక్రమంలో ఈ విమాన ప్రమాద వార్తను తెలియజేస్తూ ఒక నిమిషం మౌనం పాటించవలసిందని సభికులను కోరారు.

ఆయన శుక్రవారం సాయంత్రం మూడు సంతాప దినాలు ప్రకటించారు. విమానం బ్లాక్ బాక్స్‌ను వెలికితీసినట్లు సావో పాలో భద్రత సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

# కేటీఆర్ జైలుకు పోవడం పక్కా- బండి సంజయ్



**హైదరాబాద్ :** కేటీఆర్ ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీజేపీ స్టేట్ ఆఫీస్ లో ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. తనతో సహ బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదన్నారు. రేవంత్ పై నమ్మకం పోయిన రోజు నుండి కాంగ్రెస్ తో జరగబోయేది యుద్ధమేనన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తామన్నారు. బీఆర్ఎస్ తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్ అన్నారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని బండి సంజయ్ అన్నారు.కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం అని బండి సంజయ్ ప్రశ్నించారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి సంబంధముందా ? అన్నారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదన్నారు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్ లకూ నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ కు కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారన్నారు. కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు తేడా లేకుండా పోయిందన్నారు. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చూరగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సే నన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉందన్నారు. పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదన్నారు. కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయన్నారు.

మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే తమ బ్రాండ్ అంబాసిడర్లన్నారు. ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయనే గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలన్నారు. పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని హరీష్ రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామమన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్ నేతకు అప్పగించిందన్నారు. తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలన్నారు. కాంగ్రెస్ లో లుకలుకలు మొదలైనయన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా ? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమే కదా.. ఆనాడు డిప్యూటీ సీఎం మహమూద్ అలీయే రిబ్బన్ కటింగ్ చేశారు కదా ?

అసదుద్దీన్ ఒవైసీ.. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలన్నారు. ఒకచోట ఊరు ఊరంతా వక్ఫ్ బోర్డు భూములేనని చెప్పడం ఎంత వరకు న్యాయం ? వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా? అని ప్రశ్నించారు. ప్రైవేట్ భూములు కూడా చాలా చోట్ల వక్ఫ్ బోర్డులో ఉన్నాయి. పూర్తి విచారణ చేస్తే వివరాలు బయటకొస్తాయన్నారు. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే%ొ% వాస్తవాలన్నీ బయటకు వస్తాయన్నారు. తాను అందరి మనిషిని%ొ% కొందరు కాదనుకుంటే నేనేం చేయగలను.. పార్టీకి, శాసనసభ్యులకు మధ్య గ్యాప్ ఉందనేది సరికాదన్నారు.

తన పార్లమెంట్ పరిధిలో 80శాతానికిపైగా ఓట్లు నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను త్వరలోనే సన్మానిస్తానన్నారు. రాష్ట్ర అధక్ష మార్పు జాతీయ అధ్యక్షులు నడ్డా చూసుకుంటారన్నారు. హైకమాండ్ నిర్ణయమే తమకు శిరోధార్యమన్నారు.

# తెలంగాణకు కొత్త రైల్వే లైన్..

ఇందులో ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్న భద్రాచలం రైల్వే లైన్ కూడా ఒకటి. భద్రాచలం- మల్కాన్‌గిరి నూతన రైల్వేలైన్‌కు కేంద్రం ఆమోదం తెలిపడంపై స్పందించిన మంత్రి కిషన్‌రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. కొత్తగా ప్రతిపాదించిన ఈ రైల్వేన్ పొడవు మొత్తం 173 కిమీలు కాగా, ప్రాథమిక అంచనా వ్యయం రూ. 4109 కోట్లుగా అంచనా వేశారు. భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని మెయిన్ లైన్ రైల్ నెట్ వర్క్‌తో ఈ కొత్త ప్రాజెక్ట్‌ను అనుసంధానం చేయనున్నారు. ఇక దేశవ్యాప్తంగా రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతో 7 రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చేలా రూ. 24,657 కోట్ల అంచనా వ్యయంతో 800 కి. మీ. ల పొడవున నిర్మించనున్న 8 నూతన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతూ ఈ నెల 9 వ తేదీన జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. కేంద్ర మంత్రి మండలి ఆమోదించిన 8 నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులలో రూ. 4,109 కోట్ల అంచనా వ్యయంతో 173 కి. మీ. ల పొడవున నిర్మించనున్న భద్రాచలం %-% మల్కాన్ గిరి నూతన రైల్వే లైన్ ప్రాజెక్టు కూడా ఉండటంతో తెలంగాణ రాష్ట్రానికి కూడా పెద్దఎత్తున లబ్ధి చేకూరనుంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భద్రాచలం పట్టణానికి నూతన రైల్వే లైన్ డిమాండ్ ఈ ప్రాజెక్టుతో నెరవేరనుంది. భద్రాచలం (పాండురంగాపురం) - మల్కాన్ గిరి (జునాఘడ్) నూతన రైల్వే లైన్ ప్రాజెక్టు భద్రాచలం పట్టణాన్ని మెయిన్ లైన్ రైల్ నెట్ వర్క్ తో అనుసంధానం చేస్తుంది. మొదట ప్రతిపాదించిన భద్రాచలం- మల్కాన్ గిరి రైల్వే లైన్ 147.5 కి. మీ. లు మాత్రమే. అనంతరం ఈ ప్రాజెక్టును మరో 26.1 కి. మీ. లు పెంచి భద్రాచలం నుంచి పాండురంగాపురం వరకు పొడగించారు. జైపూర్ - మల్కాన్ గిరి మధ్యన చేపట్టిన నూతన రైల్వే లైన్ ఇప్పటికే నిర్మాణంలో ఉండగా, ఇప్పుడు కొత్తగా ప్రతిపాదించిన భద్రాచలం - మల్కాన్ గిరి నూతన రైల్వే లైన్ సౌత్ సెంట్రల్ రైల్వే (పాండురంగాపురం) -ఈస్ట్ కోస్ట్ రైల్వే (జునాఘడ్) మధ్యన నూతన కారిడార్ అభివృద్ధికి బాటలు వేయనుంది. ఈ ప్రాజెక్టు కారణంగా ఇప్పటి వరకూ రైల్వే సౌకర్యం లేని అనేక ప్రాంతాలకు నూతనంగా రైల్వే సౌకర్యాలు అందుబాటులోకి రావడంతోపాటు ఆయా ప్రాంతాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధిని సాధించనున్నాయి. అంతేకాకుండా ఈ నూతన ప్రాజెక్టుతో తెలంగాణ, ఛత్తీస్ ఘడ్, ఒడిషా రాష్ట్రాల మధ్యన ప్రజల రాకపోకలు పెరగడమే కాకుండా ఆయా ప్రాంతాలు వ్యవసాయం, వాణిజ్యం, విద్య, పర్యాటకం, ఆరోగ్య సంరక్షణ వంటి వివిధ రంగాలలో వృద్ధిని సాధించడానికి కూడా ఉపయోగపడుతుంది. ఈ నూతన ప్రాజెక్టు దక్షిణ ఒడిషా, ఛత్తీస్ ఘడ్ ప్రాంతాలు, దక్షిణ భారతదేశంలోని ఇతర ప్రాంతాలతో వాణిజ్య సంబంధాలు పెంపొందించుకోవడానికి ఒక ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడటమే కాకుండా, ఒడిషా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలోని గనులు, అల్యూమినియం, స్టీల్ ఫ్యాక్టరీల నుంచి ఆంధ్రప్రదేశ్ సముద్రతీర ప్రాంతంలో ఉన్న పోర్టులకు ఉత్పత్తులను తరలించడానికి దూరం కూడా 140 కి. మీ. తగ్గుతుంది. ఈ నూతన రైల్వే లైన్ ఛత్తీస్ ఘడ్ నుంచి ప్రజలు హైదరాబాద్, విజయవాడ ప్రాంతాలను చేరుకోవడానికి దూరాన్ని, ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా దక్షిణ ఒడిషా, సెంట్రల్ ఒడిషా ప్రాంతాల నుంచి హైదరాబాద్, విజయవాడ నగరాలకు నేరుగా కనెక్టివిటీని అందుబాటులోకి తెస్తుంది. అంతేకాకుండా పారాదీప్ పోర్టును అనుసంధానిస్తూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నేషనల్ వాటర్ వే 5 తో భవిష్యత్తులో ఈ నూతన రైల్వే ప్రాజెక్టును అనుసంధానించి మల్టీమోడల్ ట్రాన్స్ పోర్ట్ ను అభివృద్ధి చేసే అవకాశం కూడా ఉంది. దీనితోపాటు జాతీయ రహదారి 326 మీదుగా జరుగుతున్న సరుకు రవాణాను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి పెద్ద మొత్తంలో ఆకర్షించి రైల్వే నెట్ వర్క్ తో అనుసంధానం చేసే అవకాశం కూడా ఉంది. ఈ నూతన రైల్వే ప్రాజెక్టుకు ఉన్న మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్ట్ అవకాశం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో ఉన్న కృష్ణపట్నం, మచిలీపట్నం, నూతనంగా నిర్మిస్తున్న రామాయపట్నం పోర్టుల నుంచి కూడా సరుకు రవాణాను సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంది.

## జూనియర్ డాక్టర్ హంతకుడికి ఉరిశిక్ష తప్పనిసరి : మమతాబెనర్జీ

సంస్థ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తే దానికి ఎలాంటి అభ్యంతరం లేదని వివరించారు. ఇది భయంకరమైన, అసహ్యకరమైన సంఘటన అని వ్యాఖ్యానించారు. వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆందోళనలు చేస్తున్న డాక్టర్లు తమ ఆరోగ్య సేవలను కొనసాగించాలని మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. డాక్టర్లపై దౌర్జన్యాలు, నేరాలు జరగకుండా ప్రతి ఆస్పత్రిలో పోలీస్ క్యాంప్‌లు ఏర్పాటైనట్టు చెప్పారు. అలాగే ఆస్పత్రులు, మెడికల్ కాలేజీ ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాల్స్ తమ ఆస్పత్రుల్లో అంతర్గత భద్రత నిర్వహణలో బాధ్యత వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. వారి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా దర్యాప్తు చేస్తామన్నారు. ఈ సంఘటనపై సిబిఐ దర్యాప్త చేపట్టాలని ప్రతిపక్ష బీజేపీ డిమాండ్ చేసింది. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ రెండో సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ డాక్టర్ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆస్పత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఆమె మర్మాంగాలు, నోరు, కళ్ల నుంచి రక్తస్రావం జరిగినట్టు పోస్ట్‌మార్టమ్‌లో తేలింది. శుక్రవారం తెల్లవారుజామున 36 గంటల మధ్య ఆమె హత్యకు గురై ఉండవచ్చని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉందన్న అనుమానంతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఆ వ్యక్తికి ఆస్పత్రితో ఎలాంటి సంబంధం లేకపోయినా ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లో స్వేచ్ఛగా తిరిగినట్టు పోలీస్‌లు గుర్తించారు. నేరంలో ఆ వ్యక్తి పాల్గొన్నట్టు అనుమానాలు ఉన్నాయని పోలీస్‌లు వెల్లడించారు.

## నా ప్రతిష్టను దెబ్బతీసేందుకు బిజెపి, జెడిఎస్ కుట్ర: సిద్దరామయ్య



మైసూరు పట్టణాభివృద్ధి సంస్థ(ముడా) ప్లాట్ల కేటాయింపుకుంభకోణంలో తనపైన తప్పుడు ఆరోపణలు చేసి తన ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రతిపక్ష బిజెపి, జెడిఎస్ ప్రయత్నిస్తున్నాయని కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆరోపించారు. అటువంటి కుటిల యత్నాలకు తాను లొంగిపోయే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. శనివారం నాడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ తనపై చేస్తున్న ఆరోపణలను రాజకీయంగా, చట్టపరంగా ఎదుర్కొంటానని ఆయన స్పష్టం చేశారు. హెచ్‌డి కుమారస్వామి, బిఎస్ ఎడియూరప్ప, బివై విజయేంద్ర, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు ఆర్ అశోకలతోసహా ప్రతిపక్ష నాయకుల అవినీతి గుట్టును బటయపెడతానని, వారు పాల్గొన్న కుంభకోణాలను బయటపెట్టి దర్యాప్తు నివేదికల ఆధారంగా వారిపైన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.ముడా కుంభకోణంపై ప్రతిపక్షాలు చేసిన పాదయాత్రకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ జనాందోళన సభలను నిర్వహించిందని తప్పుడు ఆరోపణలతో ప్రతిపక్ష నాయకులు పాదయాత్ర చేస్తున్నారని తాము ప్రజలకు తెలియచేశామని సిద్దరామయ్య అన్నారు. సిద్దరామయ్య ప్రతిష్టపై మచ్చ వేసేందుకు వారు ప్రయత్నిస్తున్నారని, ప్రజల ఆశీస్సులతో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి వారు ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. తన ప్రతిష్టను దెబ్బతీయడం ద్వారా రాజకీయంగా తనను అణచివేయగలమని ప్రతిపక్ష నాయకులు భ్రమపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వారు(ప్రతిపక్షం) అధికారంలో ఉండగా అనేక కుంభకోణాలు జరిగయాని, వాటిని వెలుగులోకి తీసుకువచ్చి కుంభకోణాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## త్వరలోనే తెలంగాణ టీడీపీ అధ్యక్షుడ్ని నియమిస్తా: చంద్రబాబు

చేశారు. గ్రామాల్లోని క్యాడర్ ను సమన్వయం చేసుకుంటూ నేతలు ముందుకెళ్లాలని సూచించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ నూతన కమిటీల ఏర్పాటుపై చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వచ్చే 15-20 రోజుల్లో సభ్యత్వాల నమోదు ప్రారంభించే అవకాశాలు ఉన్నట్టు సూచనప్రాయంగా తెలిపారు. సభ్యత్వాల నమోదు పూర్తయ్యాకే కమిటీలు ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారని వెల్లడించారు. త్వరలోనే తెలంగాణ టీడీపీ అధ్యక్షుడిని నియమిస్తానని తెలిపారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా తెలంగాణ ఎన్నిక టీడీపీ పోటీ చేయలేకపోయిందని చంద్రబాబు వివరించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవిస్తానని తెలిపారు. కొన్ని కారణాల వల్ల తెలంగాణలో పార్టీ బలహీనపడిందని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## థర్మల్ కేంద్రాలలో బొగ్గు నిల్వలపై దృష్టి పెట్టండి

గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం, తద్వారా ఏర్పడిన నష్టాన్ని గుర్తు చేశారు. ఇక ఇప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదన్నారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదనకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఆదేశించారు.

అధికారులకు ఎలాంటి సమస్యలు న్నా వెంటనే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకురావాల ని తెలిపారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించిన ట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశ ంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, జెన్కో డైరెక్టర్లు, సీఈలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## సెట్ విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన టిజిఐఐసి నిర్మల జగ్గారెడ్డి, చిన్న ముదిరాజ్



**సంగారెడ్డి ఆగస్టు 10 (డైలీ రిపోర్ట్):** తెలంగాణ గవర్నమెంట్ సెట్ విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమంలో పాల్గొని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. టిజిఐఐసి నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లా ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఉన్నతమైన పదవులు మరెన్నో చేపట్టాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సుఖేందర్ రెడ్డి , అక్కలి శ్రీనివాస్ ముదిరాజ్, సాయికుమార్ ముదిరాజ్, నితీష్ ముదిరాజ్ , గాలయ్య యాదవ్ , విజయ్,మల్లేష్ యాదవ్, భువన్ నాగేంద్ర, ఈశ్వర్ , గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్**



**శంకర్‌పల్లి: ఆగస్టు 10 (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ హాజరై ఆయనతో కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీం భరత్ మాట్లాడుతూ బద్దం కృష్ణారెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకున్నారు. జన్మదిన వేడుకలలో మాజీ ఎంపిటిసి ఎజాస్, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, నాయకులు ప్రశాంత్ కుమార్, శంకర్, శ్రీకాంత్, మల్లికార్జున్, సంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, వెంకటేష్, మురళి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతలక్ష్మి, చిన్న శ్రీశైలం యాదవ్



**శంకర్‌పల్లి: ఆగస్టు 10:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శనివారం విశ్వహిందూ సంక్షేమ పరిషత్ నేషనల్ జనరల్ సెక్రెటరీ అనంత్ లక్ష్మి, చిన్న శ్రీశైలం యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఆలయ ప్రధాన పూజారి సాయి శివ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి హిందూ బంధువు ఆలయాలను తప్పకుండా సందర్శించాలన్నారు. భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వారు అన్నారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డిలు వారికి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్ పిల్లలతో పని చేయించుకోవడం నేరం: చేవెళ్ల నియోజకవర్గం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ ఆనందం



**శంకర్‌పల్లి: ఆగస్టు10:(డైలీ రిపోర్ట్ ):** బాల్య వయసులో ఉన్న చిన్న పిల్లలను ఎవరైనా పనులలో పెట్టుకోవడం కాని, పిల్లలతో వెట్టిచాకిరి చేయించడం కాని, గృహనిర్బంధంలో నిర్బంధించడం కాని, పరిశ్రమల్లో ఫ్యాక్టరీల్లో చిన్న పిల్లలతో పని చేయిస్తే చట్టపరంగా చర్యలు తీవ్రంగా ఉంటాయని చేవెళ్ల నియోజకవర్గం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ ఆనందం అన్నారు. శంకర్‌పల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎవరైనా చిన్న పిల్లలను ఇబ్బందులకు గురిచేసిన వాళ్లతో వెట్టి చాకిరి చేయించిన ఎవరు భయపడకుండా నిర్భయంగా ఈ నంబరుకు "9618718492" వెంటనే సమాచారం ఇవ్వండని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ చేవెళ్ల నియోజకవర్గ వైస్ చైర్మన్ టి రాములు, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ చేవెళ్ల హ్యూమన్ రైట్స్ చైల్డ్ ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ గౌడ్, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ఒకే మొక్కకు 15 బ్రహ్మ కమలాలు..

# ప్రత్యేకతలివే, చూసేందుకు వస్తున్న జనం





**శంకర్‌పల్లి: ఆగస్టు 10 (డైలీ రిపోర్ట్):** బ్రహ్మ కమలం ఒక పువ్వు పూసిందంటేనే జనం ఆసక్తిగా చూస్తారు. అలాంటిది ఒక బ్రహ్మకమలం మొక్కకి ఏకంగా పదుల సంఖ్యలో పుష్పాలుపూయడం నిజంగా అద్భుతం. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు గండేటి శ్రీరాములు గౌడ్, స్వరూప ఇంట్లో బ్రహ్మ కమలం ఏకంగా 15 పుష్పాలు వికసించాయి. ఒకేసారి 15 పుష్పాలు పూయడంపై ఇంటి యజమాని కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో బ్రహ్మ కమలాలు పూస్తాయని అనుకోలేదన్నారు. ఇన్ని పుష్పాలు ఒక్కసారే పూయడంతో చుట్టుప్రక్కల వారు చూడటానికి ఆసక్తి చూపించారు. వికసించిన పుష్పాలను చూసేందుకు ప్రజలు బారులు తీరారు. తాను ఎంతో ఇష్టంతో పెంచుకున్న బ్రహ్మకమలం మొక్క ఒక్కసారిగా 15 పుష్పాలు వికసించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చాలా మందికి బ్రహ్మ కమలాలు విరబూస్తున్నాయి. కానీ ఏకంగా 15 పుష్పాలు పూయడం చర్చనీయాంశమైంది. బ్రహ్మ కమలం శివునికి అత్యంత ప్రీతికరమైనది భక్తుల విశ్వాసం. హిమాలయాల్లో దొరికే ఈ మొక్క ఇంట్లో ఉంటే మంచిదని అందరూ భావిస్తారు. కొన్ని గంటలు మాత్రమే వికసించే ఈ అందమైన పుష్పాన్ని చూసేందుకు జనాలు కూడా పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కానీ కొన్ని మొక్కలకు మాత్రమే ఇలా భారీ పుష్పాలు వికసిస్తాయి అంటున్నారు.

# వయనాడు వరద బాధితులకు వివిధ పరిశ్రమలలో విరాళాలు సేకరణ...

- జాతీయ విపత్తుగా ప్రకటించాలి..
- శవ రాజకీయాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం...
- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య...






**సంగారెడ్డి ఆగస్టు 10(డైలీ రిపోర్ట్) :** కేరళలోని వయనాడు వరద బాధితులకు సహాయంగా సిఐటియు ఆధ్వర్యంలో వివిధ పరిశ్రమలలో సాండ్విక్ ,కిర్బీ, తోషిబా, సీనర్జీ, అగర్వాల్, పార్లే, వాగ్వాల్స్ ,బిహెచ్ఇఎల్, టి ఐ డి సి, అస్సాం కార్బన్ తదితర పరిశ్రమలలో విరాళాలు వసూలు చేయడం జరిగినది. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య తోషిబా పరిశ్రమలో విరాళాలు వసూలు చేయడం జరిగింది, సాండ్విక్ పరిశ్రమలో వసూలు చేసిన విరాళాలను రాజయ్య గారికి అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ వయనాడు తుఫానును వెంటనే జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కేరళ పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వము వివక్ష చూపుతుందని, శవ రాజకీయాలు చేస్తుందని తీవ్రంగా ఆరోపించారు, కేరళ మీద ఎప్పుడు కుట్ర పన్ను తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్ని ఘటనలు జరిగినా, ఎంత నష్టమొచ్చిన కేరళ రాష్ట్రాన్ని ఏమాత్రం ఆదుకోవడం లేదని ఆయన అన్నారు .ఆదుకోవడం కాక విమర్శలు చేస్తుండడం ఇంకా దుర్మార్గమని ఆయన అన్నారు. కేంద్ర హోం మంత్రి అమీత్ షా అబద్ధాలు ఆడాడు అని చెప్పారు. ఈరోజు ప్రధానమంత్రి మోడీ పర్యటన చేసినప్పటికీ కూడా ఒక్క రూపాయి కూడా ప్రకటన చేయకపోవడం ఆశ్చర్యం గురి చేస్తుందని ఆయన అన్నారు. గ్రామాలే తుడుచుకుపోయి 400 పైన మంది ప్రజలు చనిపోతే కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉలుకు లేదు, పలుకు లేదని ఆయన అన్నారు. అంత మంది చచ్చిపోతే కూడా ఎందుకు ప్రకటన చేయలేదని ఆయన ప్రశ్నించారు,
అందుకే జాతి విపత్తుగా ప్రకటించాలని, వెంటనే ఆర్థిక సహకారాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వివిధ పరిశ్రమంలో చేసిన విరాళాలను కేరళ సీఎం నిధికి పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు. విరాళాలు అందించిన కార్మికులందరికీ జేజేలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమాలలో వివిధ పరిశ్రమలకు చెందిన సిఐటియు నాయకులు పాండురంగారెడ్డి, మనోహర్, వెంకట్ రెడ్డి, వి ఎస్ రాజు, తలారి శ్రీనివాస్, అనంతరావు, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి ,శాంత కుమార్, హరినాథ్ ,సంతోష్ కుమార్, ఆఫీజ్ ,రోషన్, పెంటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...




## కేబినెట్ సెక్రటరీగా సోమనాథన్.. ఆర్థిక రంగ నిపుణుడికి కీలక బాధ్యతలు

**ఢిల్లీ:** ఇప్పటి వరకు 1982 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రాజీవ్ గౌబా కేబినెట్ సెక్రటరీగా పనిచేశారు. 2019లో ఈ పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు రెండేళ్ల పదవీకాలం పూర్తయిన తర్వాత కేంద్రం మరో ఏడాదికాలం పొడిగించింది. అలా ఇంకో రెండు పర్యాయాలు పొడిగించి మొత్తంగా ఐదేళ్లపాటు ఆయన్ను కేబినెట్ సెక్రటరీగా కొనసాగించింది. 2019లో నరేంద్ర మోదీ... దేశంలోనే అత్యున్నత సివిల్ సర్వీసెస్ పదవి ఏదైనా ఉందంటే అది కేబినెట్ సెక్రటరీ పదవే. కేంద్ర ప్రభుత్వానికి కళ్లు, చెవులు, ముక్కు వంటి పంచేంద్రియాలన్నీ కలగలిపితే కేబినెట్ సెక్రటరీగా చెప్పవచ్చు. అంత కీలకమైన పదవికి కేంద్ర ప్రభుత్వం 1987 బ్యాచ్ తమిళనాడు కేడర్‌కు చెందిన ఐఏఎస్ (%ఞూూ%) అధికారి టీవీ సోమనాథన్‌ను ఎంపిక చేసింది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కేబినెట్ సెక్రటరీగా పనిచేసిన రాజీవ్ గౌబా స్థానంలో సోమనాథన్ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అవసరమైతే మరికొన్నాళ్లు పదవీకాలాన్ని పొడిగించే అవకాశం కూడా ఉంటుంది.ఇప్పటి వరకు 1982 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రాజీవ్ గౌబా కేబినెట్ సెక్రటరీగా పనిచేశారు. 2019లో ఈ పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు రెండేళ్ల పదవీకాలం పూర్తయిన తర్వాత కేంద్రం మరో ఏడాదికాలం పొడిగించింది. అలా ఇంకో రెండు పర్యాయాలు పొడిగించి మొత్తంగా ఐదేళ్లపాటు ఆయన్ను కేబినెట్ సెక్రటరీగా కొనసాగించింది. 2019లో నరేంద్ర మోదీ నేతృత్వంలో రెండోసారి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో పాటు జమ్ము-కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని కేంద్రం పార్లమెంటులో పాస్ చేసింది. ఈ మొత్తం వ్యవహారానికి ఆర్కిటెక్ట్‌గా రాజీవ్ గౌబాకు పేరుంది. అంతేకాదు, ఆ తర్వాత వచ్చిన కోవిడ్-19 మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ఆయన చూపిన చొరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఆకట్టుకుంది. అందుకే 2021, 2022, 2023లో వరుసగా గౌబా పదవీకాలాన్ని మోదీ పొడిగిస్తూ మొత్తంగా 5 ఏళ్ల పాటు ఆ పదవిలో కొనసాగేలా చేశారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.1987 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి టీవీ సోమనాథన్‌కు ఆర్థిక రంగ నిపుణుడిగా పేరుంది. కలకత్తా యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో చేసిన పీహెచ్డీ మాత్రమే కాదు, ఆయన తన సర్వీసులో నిర్వహించిన పదవులు కూడా ఆయనకు ఈ పేరు తెచ్చిపెట్టాయి. తమిళనాడు ప్రభుత్వంలో వేర్వేరు హోదాల్లో పనిచేసిన ఆయన, 2007 నుంచి 2010 మధ్యకాలంలో చెన్నై మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్ (%వీణ%)గా పనిచేశారు. అలాగే తమిళనాడు ముఖ్యమంత్రి కార్యాలయంలో కార్యదర్శిగానూ సేవలు అందించారు. కేంద్ర సర్వీసుల్లో 2019 నుంచి 2021 మధ్యకాలంలో ఆర్థిక శాఖలో ఫైనాన్స్ ఎక్స్‌పెండిచర్ సెక్రటరీగా, తర్వాత ఆర్థిక శాఖ కార్యదర్శిగా కూడా పనిచేశారు. 2015 నుంచి 2017 మధ్యకాలంలో ప్రధాన మంత్రి కార్యాలయంలో జాయింట్ సెక్రటరీగా, ఆ తర్వాత అదనపు కార్యదర్శిగా సేవలు అందించారు. కార్పొరేట్ వ్యవహారాల శాఖలో స్వల్పకాలం పాటు జాయింట్ సెక్రటరీగానూ ఆయన పనిచేశారు. వాషింగ్టన్ (%ఱజ%)లో ఉన్న వరల్డ్ బ్యాంక్‌లో కార్పొరేట్ ఎఫైర్స్ డైరెక్టర్‌గా సోమనాథన్ పనిచేశారు. 1996లో యంగ్ ప్రొఫెషనల్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా వరల్డ్ బ్యాంక్ ఈస్ట్ ఏషియా అండ్ పసిఫిక్ రీజనల్ వైస్ ప్రెసిడెన్సీలో ఫైనాన్షియల్ ఎకనమిస్ట్‌గా పనిచేశారు. 2000 నాటికి ఆయన వరల్డ్ బ్యాంక్‌లో సెక్టార్ మేనేజర్లుగా ఎదిగిన అతి చిన్న వయస్కుల్లో ఒకరిగా నిలిచారు. వరల్డ్ బ్యాంక్ బడ్జెట్ పాలసీ గ్రూపు మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2011లో ఆయన సేవలు తమకు మళ్లీ అవసరమున్నాయని వరల్డ్ బ్యాంక్ కోరడంతో ఆయన వరల్డ్ బ్యాంక్ డైరెక్టర్‌గా 2015 వరకు పనిచేశారు.కేబినెట్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించే వరకు ఆయన్ను తక్షణమే ఆ విభాగంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (%ూణ%)గా నియమిస్తున్నట్టు కేబినెట్ నియామకాల కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది.

## బెంగళూరులో ట్రేడింగ్ స్కామ్

**బెంగళూరు:** టెక్ ఇండస్ట్రీ దంపతులు ఆన్ లైన్ ట్రేడింగ్ స్కామ్ లో పోగొట్టుకున్న డబ్బులో చాలా వరకు పోలీసులు తిరిగి రాబట్టారు. పోలీసులు సకాలంలో స్పందించడంతో ఇది సాధ్యమైంది. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ దంపతులు రూ. 1.53 కోట్లు పోగొట్టుకోగా, దానిలో రూ. 1.4 కోట్లను 50 అకౌంట్ల నుంచి బెంగళూరులోని ఈస్ట్ డివిజన్ సైబర్ క్రైమ్ పోలీసులు తిరిగి రాబట్టారు. ఆన్ లైన్ పెట్టుబడి స్కామ్ లో వారు మోసగించబడ్డారు.
పెట్టుబడి పెడితే బాగా లాభాలొస్తాయని మోసగాళ్లు బనస్వాడీ లో నివసించే దంపతులను నమ్మించారు. స్కామర్లు యూకె నుంచి ఆపరేట్ చేస్తున్నారు. దోచుకున్న డబ్బును బదలాయించేందుకు వారు ఉత్తర భారత దేశానికి చెందిన వ్యక్తుల తో 'మూలే అకౌంట్ల' నెట్ వర్క్ నడిపించారు. మోసగాళ్లు వంచితులకు ఫేక్ వెబ్సైట్లను ఇచ్చారు. వాటిని వారే మానిటర్ చేసేవారు. పెట్టుబడి ఇబ్బడిముబ్బడిగా పెరిగే సరికి బెంగళూరు టెక్కీ దంపతులు తబ్బిబ్బయ్యారు. కానీ వారు డబ్బును విత్ డ్రా చేయాలని ప్రయత్నించినప్పుడు డినైల్ సూచించింది. తర్వాత అకస్మాత్తుగా ఇన్ యాక్సెసిబుల్ అయిపోయింది.
స్కామ్ గురించి వారు తెలుపగానే వారిని ప్లాట్ ఫామ్ నుంచి బ్లాక్ చేశారు. దాంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డబ్బు ఎలా ట్రాన్స్ఫర్ అయిందో ట్రాక్ చేసి 50 అకౌంట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారు. పోగొట్టుకున్న సొమ్ములో చాలా వరకు తిరిగి రాబట్టారు.
ఇదిలావుండగా ఆన్ లైన్ పెట్టుబడిలో జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు పౌరులను కోరారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే రిపోర్టు చేయాలనికూడా చెబుతున్నారు.

# చుట్టమల్లే ట్రోల్స్.. అసలు జాన్వీ ఏమందంటే..



దేవర సినిమా నుంచి సెకండ్ సింగిల్ గా చుట్టమల్లే సాంగ్ ప్రేక్షకుల ముందుకి వచ్చిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్, జాన్వీ కపూర్ మీద చిత్రీకరించిన ఈ రొమాంటిక్ సాంగ్ కి పబ్లిక్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్యూర్ మెలోడీ బీట్ తో సాగే ఈ రొమాంటిక్ విరహగీతంలో జాన్వీ కపూర్ ని కొరటాల శివ చాలా గ్లామరస్ గా చూపించారనే మాట వినిపిస్తోంది. ఎన్టీఆర్ ఫ్యాన్స్ అయితే ఈ సాంగ్ చూసిన తర్వాత చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.అనిరుద్ రవిచందర్ దేవర సినిమాకి అద్భుతమైన సాంగ్స్ ని అందిస్తున్నాడనే కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. ఫస్ట్ సింగిల్ గా వచ్చిన ఫియర్ సాంగ్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. అంతకంటే ఎక్కువగా చుట్టమల్లే సాంగ్ కి ప్రేక్షకాదరణ లభిస్తోంది. ఈ సాంగ్ ప్రస్తుతం ట్రెండింగ్ లో దూసుకుపోతోంది. యుట్యూబ్ లో 50 మిలియన్ వ్యూస్ ని క్రాస్ చేసి నెంబర్ వన్ స్థానంలో నడుస్తోంది. మధ్యలో కాస్త ట్రోల్స్ వచ్చినా ఆ విషయంను మేకర్స్ పెద్దగా పట్టించుకోలేదు. హీరోయిన్ కూడా అవేమి పట్టించుకోకుండా కేవలం పాజిటివ్ గానే రెస్పాండ్ అయ్యింది. తాజాగా ఈ సాంగ్ కి వస్తోన్న రెస్పాన్స్ పై జాన్వీ కపూర్ రియాక్ట్ అయ్యింది. చుట్టమల్లే సాంగ్ కి ట్రోలింగ్ రానందుకు చాలా హ్యాపీగా ఉందని జాన్వీ కపూర్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. నెగిటివ్ ట్రోల్స్ వస్తాయేమో అని భయపడ్డాను. కానీ సాంగ్ కి వస్తోన్న స్పందన చూసిన తర్వాత చాలా సంతోషంగా ఉంది.తన డాన్స్ తో పాటు, జూనియర్ ఎన్టీఆర్ తో ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ కూడా బాగుందనే ఫీడ్ బ్యాక్ పబ్లిక్ నుంచి వస్తోందని తెలిపారు. ఈ సాంగ్ పై అప్పుడే సోషల్ మీడియాలో షార్ట్స్ క్రియేట్ చేసి విపరీతంగా షేర్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ కూడా వీటిని తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేస్తోంది. టాలీవుడ్ లో గ్రాండ్ ఎంట్రీని జాన్వీ కపూర్ ఎక్స్ పెక్ట్ చేసింది. బాలీవుడ్ లో ఆశించిన స్థాయిలో క్రేజ్ రాకున్న తెలుగు ప్రేక్షకులు మాత్రం కచ్చితంగా సక్సెస్ తో స్వాగతం చెబుతారని జాన్వీ కపూర్ భావించింది. దానికి తగ్గట్లుగానే ప్రస్తుతం దేవర నుంచి వచ్చిన రొమాంటిక్ సాంగ్ కి భారీ రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా జాన్వీ కపూర్ అందానికి ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉందనే మాట వినిపిస్తోంది. ఈ సాంగ్ తో మూవీ పైన కూడా అంచనాలు పెరిగాయి. సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గా దేవర మూవీ రిలీజ్ కాబోతోంది. కచ్చితంగా మూవీ వండర్స్ క్రియేట్ చేస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# పీకాక్ పై జాన్వీ ధగధగలు

# జివ్వు మనిపించేలా!




బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ ఫ్యాషన్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిష్ ఎంపికల్లో తానో బ్రాండ్ అని తొలి నాళ్లలో ముద్ర వేసేసింది. అటుపై నటిగా పరిణితి చెందుతోన్న క్రమం కొద్ది ఎంపికల్లో మరింత యూనిక్ స్టైల్ ని అనుసరించడం మొదలు పెట్టింది. బ్యూటీ పరంగా ఎలివేషన్ కోసం అమ్మడు సరిహద్దులు ఎప్పుడో దాటిపోయింది. విదేశీ మోడల్స్ నే తలపించేలా? ఎన్నో ఎంపికల్లో మెరిసింది. మురిపం నెక్ట్ లెవల్ అనొచ్చు. డిజైనర్ దుస్తుల్లో జాన్వీ స్టైల్ కా బాప్ అనిపించింది. పింక్ అండ్ రెడ్ కాంబినేషన్ ఎంపికలో ఎంతో ఆకర్షణీయంగా హైలైట్ అవుతుంది. గులాబీ రంగు బాటమ్ పై మ్యాచింగ్ టాప్ ధరించి ఆద్యంతం స్కిన్ షోని హైలైట్ చేసింది. ఆ డిజైనర్ ని మరింత అందంగా తీర్చిదిద్దేలా ఎరుపు రంగు ఫ్లోరల్ ఎంపిక మరింత ఆకర్షణీయంగా మలిచింది. ఇక జాన్వీ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ..హెయిర్ స్టైల్..అలంకరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఇప్పటికే అమ్మడు పీకాక్ కోసం చాలా సందర్భాల్లో ఫోటో సెషన్లు ఇచ్చింది. డిజైనర్ దుస్తుల్లో వివిధ భంగిమల్లో జాన్వీ అందాలతో కుర్రకారుని ఆకర్షించిన సందర్భాలెన్నో. పీకాక్ కవర్ పేజీలు అంటేనే బాలీవుడ్ భామలకు ఓ బ్రాండ్. జాన్వీలాంటి ఫేం ఉన్న బ్యూటీ మెరిసిందంటే? మరింత సంచలనమే.ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది. జాన్వీ అభిమానులు ఆమె అందాన్ని పొగిడేస్తూ రకరకాల కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక జాన్వీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు, హిందీ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుం ది . యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన 'దేవర'లో నటిస్తోంది. ఇది పూర్తి కాగానే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో మరో సినిమా చేయనుంది. జాన్వీ ఊ కొట్టాలేగానీ ఇంకా చాలా మంది హీరోలు, దర్శకులు వెయిట్ చేస్తున్నారు.

# రామ్ చరణ్ మూడు పాత్రలు.. నిజమెంత?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో రామ్ చరణ్ చేస్తోన్న మూవీ ఇదే కావడంతో ఎక్స్ పెక్టేషన్స్ భారీగా పెట్టుకున్నారు. శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. దిల్ రాజు భారీ బడ్జెట్ తో మూవీని నిర్మిస్తున్నారు. రామ్ చరణ్ అయితే ఇప్పటికే గేమ్ చేంజర్ లో తన పోర్షన్ కి సంబంధించిన షూటింగ్ కంప్లీట్ చేసుకున్నారు. పెండింగ్ వర్క్ ని ప్రస్తుతం శంకర్ ఫినిష్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో రామ్ చరణ్ త్రిపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం కొద్ది రోజులుగా నడుస్తోంది. మూడు విభిన్న పాత్రలలో ఈ మధ్యకాలంలో జూనియర్ ఎన్టీఆర్ చేశారు. జై లవకుశ సినిమాలో జూనియర్ అన్నదమ్ములుగా మూడు డిఫరెంట్ రోల్స్ లో కనిపించాడు. అందులో ఒకటి నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ కూడా ఉండటం విశేషం. దీంతో రామ్ చరణ్ గేమ్ చేంజర్ లో మూడు భిన్నమైన రోల్స్ లో నటిస్తున్నాడనే టాక్ రావడంతో మెగా ఫ్యాన్స్ చాలా చాలా ఆసక్తి పెరిగింది. అయితే నిజానికి చరణ్ ఈ సినిమాలో తండ్రి కొడుకులుగా రెండు పాత్రలలోనే కనిపించబోతున్నాడంట. తండ్రి అప్పన్న క్యారెక్టర్ పొలిటికల్ లీడర్ గా ఉండబోతోంది. అతనికి జోడీగా అంజలి నటించింది. ఆ పాత్రకి మంచి ప్రాధాన్యత ఉంటుందంట.అతని కొడుకు రామ్ నందన్ క్యారెక్టర్ లో రెండు వేరియేషన్స్ ఉంటాయని తెలుస్తోంది. కొంత భాగం కాలేజీ స్టూడెంట్ గా రామ్ చరణ్ ఆ పాత్రలో కనిపిస్తాడంట. తరువాత సివిల్ సర్వీస్ సాధించి ఐఏఎస్ ఆఫీసర్ గా మారిన తర్వాత కంప్లీట్ న్యూ లుక్ లో చరణ్ క్యారెక్టర్ ఉంటుందంట. ఈ రెండు క్యారెక్టర్స్ వేరియేషన్స్ కూడా చాలా పెర్ఫెక్ట్ గా శంకర్ డిజైన్ చేశారంట. ఎస్.జె. సూర్య ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటించాడు. అవినీతి రాజకీయ నాయకుడిపై పోరాడే ఐఏఎస్ ఆఫీసర్ గా రామ్ చరణ్ కనిపిస్తాడని తెలుస్తోంది. మంచి కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు సినిమాలో అదిరిపోయే పాటలు, రామ్ చరణ్ మాస్ స్టెప్పులు ఈ సినిమాలో పుష్కలంగా ఉంటాయనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే థమన్ కూడా గేమ్ చేంజర్ లో సాంగ్స్ కి ఫ్యాన్స్ థియేటర్స్ లోనే డాన్స్ చేస్తారని చెప్పుకొచ్చాడు.

ఈ మూవీ క్రిస్మస్ కానుకగా డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకి రానుందని దిల్ రాజు ఇప్పటికే కన్ఫర్మ్ చేశారు.



# మాజీలిద్దరు మళ్లీ బ్యాచిలర్ అయ్యేనే!

ఆదిత్యారాయ్ కపూర్-శ్రద్ధాకపూర్ మధ్య ఏ రేంజ్ లవ్ స్టోరీ నడిచిందో తెలిసిందే. 'ఆషీకీ-2' లో ఆన్ స్క్రీన్ పై రొమాంటిక్ లవ్ స్టోరీలో కలిసి నటించి...ఇద్దరు రియల్ లవ్ స్టోరీలో మునిగిపోయారు. కొన్నాళ్ల పాటు బాలీవుడ్ లో బెస్ట్ లవర్స్ గా కొనసాగారు. ఇద్దరి మధ్య అన్యోన్యత చూసి పెళ్లి చేసుకోవడం ఖాయమనుకున్నారు. ఇద్దరి మధ్య అంతటి సీరియస్ లవ్ ట్రాక్ నడిచింది అప్పట్లో. కానీ కాలం ఆ ప్రేమను దూరం చేసింది.ఇద్దరి మధ్య ఎడబాటు మొదలవ్వడంతో బ్రేకప్ తో వేరయ్యారు. ఆ తర్వాత ఎవరి ప్రయాణం వారిది అన్నట్లుగా ముందుకు సాగారు. చాలా కాలం పాటు మళ్లీ లవ్ లో పడింది లేదు. కొన్నేళ్ల తర్వాత మళ్లీ ఆదిత్యా రాయ్ కపూర్...యువ నాయిక అనన్యా పాండేకి దగ్గరయ్యాడు. వీళ్లిద్దరి మధ్య కూడా ప్రేమ పరుగులే పెట్టింది. పరిచయం స్నేహంగా మారడం..అటుపై అది ప్రేమగా రూపాంతరం చెందడంతో? బాండింగ్ మరింత బలపడింది. కానీ అది కూడా కొంత కాలమేనని బ్రేకప్ తో జనాలకు అర్దమైంది. ఇటీవలే ఈ జోడీ కూడా వేరయ్యారు. బ్రేకప్ పార్టీని సైతం ఎంతో గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ప్రత్యేకంగా స్నేహితుల్ని ఆహ్వానించి మరీ విడిపోతున్నామని చెప్పి ఫుల్లుగా పార్టీ ఎంజాయ్ చేసారు. సరిగ్గా ఇదే సమయంలో శ్రద్ధాకపూర్ కూడా రాహుల్ మోడీతో సీరియల్ లవ్ లో ఉన్నట్లు నెట్టింట ప్రచారం ఊపందుకుంది. కలిసి పార్టీలకు వెళ్లడం...వెకేషన్లకు వెళ్లడం..ఎయిర్ పోర్టులో జంటగా చిక్కడం వంటి సన్నివేశాలో వీళ్లిద్దరి మధ్య వీడదీయరాని బంధం ఏర్పడిందని బాలీవుడ్ మీడియా కోడై కూసింది. అయితే ఇది కూడా మూడు నాళ్ల ముచ్చటేనని గత నెలలోనే తేలిపోయింది. రాహుల్ మోడీని శ్రద్ధా కపూర్ ఇన్ స్టాలో అన్ ఫాలో చేయడంతో ఇది తెగిపోయిన బంధమేనని మీడియాలో హైలైట్ అయింది. అలా ఆదిత్యారాయ్ కపూర్-శ్రద్ధ కపూర్ మళ్లీ ఏకాకులుగా మారారు. ప్రస్తుతం ఇద్దరు బాలీవుడ్ లో తోడు లేని బ్యాచిలర్స్. మరి మళ్లీ ఆ ఇద్దరు కలిసే అవకాశం ఏదైనా? ఉందా? అన్నది చూడాలి.

# తాప్సీ క్రేజీ సీక్వెల్.. రెస్పాన్స్ ఎలా ఉందంటే..



తాప్సీ, విక్రాంత్ మస్సే లీడ్ రోల్ లో 2021లో వచ్చిన హసీనా దిల్ రుబాకి నెట్ ఫ్లిక్స్ లో విపరీతమైన ఆదరణ లభించింది. మూవీకి ఏవరేజ్ టాక్ వచ్చిన కూడా ఓటీటీలో మాత్రం ఆ టైంలో మూవీ హైయెస్ట్ వ్యూవర్ షిప్ ని సొంతం చేసుకుంది. ఫ్యామిలీ క్రైమ్ థ్రిల్లర్ జోనర్ లో ఆ సినిమా తెరకెక్కింది. తాప్సీ, విక్రాంత్ భార్య భర్తలుగా మొదటి పార్ట్ లో నటించారు. హసీనా దిల్ రుబాకి సీక్వెల్ గా ప్యార్ అయి హసీనా దిల్ రుబా మూవీ వచ్చింది. ఇందులో కూడా విక్రాంత్ పాత్ర ఉంటుంది. అయితే ఫ్లాష్ బ్యాక్ నెరేషన్స్ లోనే ఆయన క్యారెక్టర్ ఉంటుంది. డైరెక్ట్ ఓటీటీలోనే ఈ మూవీ రిలీజ్ అయ్యింది. మొదటి సినిమా మీద ఉన్న హైప్ కారణంగా ఈ సీక్వెల్ కి కూడా ఓటీటీ ప్రేక్షకుల నుంచి మంచి అటెన్షన్ క్రియేట్ అయ్యింది. తాప్సీకి కూడా ఈ మధ్య సరైన సక్సెస్ లేకపోవడంతో ఈ సీక్వెల్స్ పై చాలా హోప్స్ పెట్టుకుంది. ఇదిలా ఉంటే ఆగష్టు 9న రిలీజ్ అయిన ప్యార్ అయి హసీనా దిల్ రుబాకి పబ్లిక్ నుంచి మిక్స్ టాక్ వస్తోంది. సినిమాలో థ్రిల్లర్ ఎలిమెంట్స్, తో పాటు ఇంటరెస్టింగ్ ట్విస్ట్ లు ఉన్నాయని అంటున్నారు. సినిమా కథలోకి వెళ్తే రాణి, రిషబ్ వేరొక ప్రాంతానికి వెళ్ళిపోయి వారి ఐడెంటిటీ మార్చుకొని హ్యాపీగా బ్రతుకుతూ ఉంటారు. సీక్రెట్ గా కలుస్తూ వేరొక దేశం వెళ్లిపోవాలని అనుకుంటారు. నీల్ మేనమామ ఈ కేసు అనుమానాలు వ్యక్తం చేయడంతో మరల కేసుని రీఓపెన్ చేస్తారు. దీంతో వారి ప్లాన్ తలక్రిందులు అవుతుంది. తరువాత కథ ఇంటరెస్టింగ్ కోణంలోకి వెళ్తుంది. ఊహించని ట్విస్ట్ లతో సాగుతుంది.